# పాలకున్ని కాదు సేవకున్ని..

- సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం
- పథకాలను ప్రజలకు వివరించాలి
- బీఆర్ఎస్ అంటే ప్రజలకు భరోసా
- కాంగ్రెస్, బీజేపీ అంటే దగా
- భపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

రేగొండ, అక్టోబర్ 30 : 'నేను పాలకుని కాదు.. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవకుడిని' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని పొనగల్లు, మడుత్తపల్లి, కొడవటంచ, గూడెపల్లె, లింగాల, రేపాక గ్రామాల్లో సోమవారం కార్యకర్తలు, ముఖ్య నాయకులతో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజు సారయ్యతో కలిసి ఎమ్మెల్యే గండ్ర ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి తర్వాత సీఎం కేసీఆర్ పదేళ్లలో ఆదర్శవంతమైన పాలన అందించి ప్రజల మన్ననలు పొందారన్నారు. బీఆర్ఎస్ అంటే ప్రజలకు భరోసా అని.. కాంగ్రెస్, బీజేపీలు అంటేనే దగాకోరు, దళారీ పార్టీలని ప్రజలకు తెలుసన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కోరారు. 60 ఏండ్లలో జరిగిన అభివృద్ధి, పదేండ్లలో బీఆర్ఎస్ చేసిన పనులను ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. సంబ్బండ వర్గాల సంక్షేమానికి రాష్ట్రంలో అనేక పథకాలు తీసుకొచ్చి దేశంలోనే రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. సీఎం కేసీఆర్ ప్రజలే తన శ్వాస, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారని, మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అయితే రాష్టం బంగారుమయమవుతుందన్నారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త 30 రోజులను ఒక దీక్షగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పని చేసిన ప్రతి ఒక్కరికీ తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. తాను, తన కుటుంబ సభ్యులు జీఎం ఆర్ ట్రస్టు ద్వారా పేదలకు డ్రైవింగ్ లైసెన్స్‌లు, రోగులకు ఉచిత భోజనాలు, విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. పని చేసేవారిని ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.

### మ్యానిఫెస్టోను ఇంటింటికీ తీసుకెళ్లాలి

**– నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ సారయ్య**

కార్యకర్తలు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటా తీసుకెళ్లాలని నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. గండ్ర గెలుపు బాధ్యతను ప్రతి ఒక్కరు తమ భుజాలపై వేసుకొని మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలన్నారు. ఉద్యమాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణను ఎలా అభివృద్ధి చేసుకుంటున్నాము.. ఎలాంటి పథకాలు అమలు చేశాము.. ఎంత అభివృద్ధి జరిగింది.. రానున్న ఐదేళ్లలో ఏం చేయబోతున్నమనేది ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్‌చార్జి గండ్ర అభిలాష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇంగే మహేందర్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మోడెం ఉమేశ్‌గౌడ్, మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, సర్పంచులు గంపల సుమలత, కుసుంభ రంజిత్, పబ్బ శ్రీనివాస్, పోనగంటి తిరుపతి, ఎంపీటీసీలు ఎర్రబెల్లి రవీందర్‌రావు, కేసిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, వెంగల సుజాత, నాయకులు పున్నం రవి, కొల్లుగ్గిరి రాజేశ్వర్‌రావు, మైస భిక్షపతి, కుందురు విద్యాసాగర్‌రెడ్డి, మాదాటి కర్ణాకర్‌రెడ్డి, కోలెపాక భిక్షపతి, సామల పాపిరెడ్డి, ఐలి శ్రీధర్‌గౌడ్, గంజి రజినీకాంత్, గుర్రం తిరుపతిగౌడ్, గంపల లింగయ్య ఐలుమల్లు, సాంబయ్య, పాణి, సూర నర్సింగరావు, వేణు, మహేందర్, మోటపోతుల రవి, తాళ్లపెల్లి రవీందర్, పోగు సుమన్, కోడెపాక మొగిలి పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమాణారెడ్డి
- కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే పునాదులని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని గోరికొత్తపల్లి, వెంకటేశ్వర్లపల్లె, సుల్తాన్‌పూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన నాయకులు సోమవారం బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే గండ్ర పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ గోరికొత్తపల్లి మండల అధ్యక్షుడ మటిక సంతోష్ ఆధ్వర్యంలో వనం సూరయ్య, ఓరుగంటి రవి, పల్లె భిక్షపతి, నిమ్మల మల్లయ్య, రాజయ్య, బిల్ల తిరుపతి, వనం రమేశ్‌తో పాటు రెండు వందల మందికి పైగా కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు క్యాంపు కార్యాలయంలో గండ్ర సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనిచేసే ప్రభుత్వానికే ప్రజల మద్దతు ఉంటుందని, ఏ గ్రామానికి వెళ్లినా బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అడ్రస్ గల్లంతవడం ఖాయమన్నారు. కార్యక్రమంలోజడ్పీటీసీ సాయిని విజయ, సర్పంచులు అంబాల చందు, పాతపెల్లి సంతోష్, నాయకులు చిగురుమామిడి రాజు, రఘుసాల తిరుపతిరావు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరినవారితో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నాగజ్యోతికి బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న మహిళలు, పక్కన మండల ఎన్నికల ఇన్‌చార్జి సమ్మారావు

# తాడ్వాయి ఉద్యమాల పురిటిగడ్డ

- కాంగ్రెస్ గూండాలకు భయపడేదిలేదు
- బీఆర్ఎస్‌తోనే పేదల ఆర్థికాభివృద్ధి సాధ్యం
- గిరిజనేతరులకు పట్టాలిస్తాం
- ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం
- ములుగు అభ్యర్థి నాగజ్యోతి
- మేడారంలో తల్లులకు పూజలు
- ఇంటింటా ప్రచారం చేసిన 'బడే'

తాడ్వాయి, అక్టోబర్ 30 : తాడ్వాయి మండలం ఉద్యమాల పురిటిగడ్డ అని కాంగ్రెస్ గూండాలు, రౌడీలకు భయపడేదిలేదని ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మను సోమవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మనర్సింహారావు, మూడు మండలాల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావుతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం ఆమె మండలంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మేడారంతో పాటు ఊరట్టం, కొత్తూరు. బయ్యక్కపేట గ్రామాల్లో ప్రజలను కలిసి తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీకి చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండు వా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయా గ్రామాల్లో నాగజ్యోతి మాట్లాడుతూ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్న వారిని కాంగ్రెస్ గూండాలు బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి బెదిరింపులకు భయపడి అసమర్థులను ఎన్నుకోవద్దని ప్రజలను కోరారు. గతంలో మన రాష్ట్రం నుంచి పక్క రాష్ట్రాలకు వలస వెళ్లి బతికేవారని, బీఆర్ఎస్ పాలనలో ఉపాధి అవకాశాలు మెరుగవడంతో స్వగ్రామాలకు తిరిగొస్తున్నారన్నా రు. అసైన్డ్ భూములకు పట్టాలు ఇచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభు త్వం కసరత్తు చేస్తుందని, రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తామని నాగజ్యోతి హామీ ఇచ్చారు. ఎన్నికల మ్యానిఫెస్టోతో కాంగ్రెస్ నే తలకు మైండ్ బ్లాంక్ అయ్యిందని, దీంతో వారు ఏం మాట్లాడుతున్నారో అర్థంకావడంలేన్నారు. కర్ణాటకలో అమలుకు సా ధ్యం కాని హామీలిచ్చి నేడు ప్రజలను గోసపెడుతున్నారన్నారు. తెలంగాణ ప్రజలు ఇది గమనించాలని కోరారు. తన కుటుంబం పీడిత ప్రజల పోరాటాలు చేసి అసువులు బాసాసిందని, తాను కూడా ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజలకు సేవ చేస్తానని, తనను ఆ దరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్లయ్య, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# భద్రాచలం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- వెంకట్రావును ఎమ్మెల్యేగా గెలిపించుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం
- భద్రాచలం ఎన్నికల ఇన్‌చార్జి తాత మధుసూదన్

భద్రాచలం, అక్టోబర్ 30 : భద్రాచలం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇన్‌చార్జి మధుసూదన్ అన్నారు. సోమవారం కనకదుర్గమ్మ ఆలయం లో పూజలు చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. తర్వా త బీఆర్ఎస్ కార్యాలయంలో ఐదు మండలాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలతో నిర్వ హించిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడారు. భద్రాచలం రామాలయ అభివృద్ధితో పాటు, కరకట్ట పొడిగింపును ప్రభు త్వం చేపడుతున్నదన్నారు. ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని టెండర్ కూడా పూర్తయినట్లు చెప్పారు. డిసెంబర్10లోగా పనులు ప్రారంభమవుతాయన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావును గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే పాత రోజులు వస్తాయన్నారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రావు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీకి చెందిన కొందరు నేతలు, బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడికి పాల్పడుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. ప్రజల్లో బీఆర్ఎస్‌కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేని కొంతమంది బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ ప్రజలు తమతోనే ఉన్నారని స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మధుసూదన్, పక్కన ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రావు

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే చేరికలు

**బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు**

ఏటూరునాగారం, అక్టోబర్30 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. సోమవారం మండలంలోని అల్లవారి ఘనపురం, చెల్పాక గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి రోడ్లు భవనాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, లక్ష్మీనర్సింహారావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు ఖాయమని తెలిపారు. కార్యకర్తలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాని ఓట్లను అభ్యర్థించాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో పకల నర్సింగరావు, కర్ణ ప్రవీణ్, ఆదినారాయణ, నరేంద్రర్, బోడ రాజు, సకినాల రాకేశ్, రఘు, ప్రవీణ్, అంతటి వెంకటేష్ ఉన్నా రు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, ఎంపీటీసీ కోటా నర్సింహులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బోడ శంకర్ పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు, పక్కన మెట్టు శ్రీనివాస్

### బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ మండల బ్లాక్ ఉపాధ్యక్షుడు

కన్నాయిగూడెం మండల బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొగ్గుల సుధాకర్ సోమవారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, రోడ్లు భవనాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.